ఆంధ్రజ్యోతి

# మానవ వనరుల నిర్వహణ అత్యంత క్లిష్టకరం



చర్చావేదికపై ప్రముఖులు

**ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు:** మానవ వనరుల నిర్వహణ అత్యంత క్లిష్టకరమైందని స వాళ్లతో కూడుకున్నదని జైన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సు అభిప్రాయ పడింది. చేంజింగ్ రోల్ ఆఫ్ హెచ్ ఆర్ఎం అనే అంశంపై నగరంలో ఏర్పాటైన ఈ జాతీయ సదస్సులో 75కు పైగా సాంకేతిక పత్రాలను సమర్పిస్తున్నారు. విప్రో టెక్నాలజీ మానవ వనరుల విభాగం ఉపాధక్షురాలు నందిని మాటియాని మాట్లాడుతూ మానవ వనరులను సద్వినియోగం చేసుకొనే సంగతి పక్కనపెడితే అత్యంత సమర్థులైన వారిని ఎంపిక చేయడం అత్యంత కఠినమైన కార్యక్రమమన్నారు. భారతదేశంలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని పోటీ కూడా అంతే తీవ్రంగా ఉందని ఆమె అభిప్రాయ పడ్డారు. మహీంద్రో ఎయిరో స్పేస్ మానవ వనరుల విభాగం ఉన్నతాధికారి దయానంద గుడిన్ మాటాడుతూ మానవ వనరుల విభాగంలో ఇప్పటి వసరాలకు తగినట్టుగా కొన్ని మార్పులు, చేర్పులు అవసరమన్నారు. నైపుణ్యాన్ని ఎంత అధికంగా పెంచుకొంటే అంతగా రాణించే అవకాశం లభిస్తుందని జేజీ ఐ గ్రూప్ కమ్యునికేషన్ విభాగానికి చెందిన అపర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఇదే సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక చర్చాగోష్ఠి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు.